విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 07, జూన్ 2024

శాంతిభద్రతల పరిరక్షణకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

సమస్యాత్మక ప్రాంతాలలో పర్యటించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-రాయదుర్గం : శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడొద్దని తన సిబ్బందికి జిల్లా ఎస్పీ గౌతమిశాలి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా చర్యలు తప్పవు, ఎవరైనా ఆస్తులు ధ్వంసానికి పాల్పడిన, అల్లర్లు చేసిన రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.అనంతరం రాయదుర్గంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఎస్పీ పర్యటించారు.లక్ష్మీబజార్, కణేకల్‌రోడ్డు, ఓబుళాచారిరోడ్డు,నేసేపేట, శాంతినగర్, వినాయకనగర్, తేరుబజార్, మారెమ్మగుడి ఏరియా, పైతోట తదితర ప్రాంతాలలో కలియతిరిగారు. ఆయా కాలనీల్లోని తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఆయా ముఖ్యమైన కాలనీలలో మొబైల్ బృందాలచే పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీతో పాటు కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, రాయదుర్గం అర్బన్ సీఐ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం నందు గురువారం రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేశారు. కూడేరు రైతు భరోసా కేంద్రంలో మండలం లోని 12 ఆర్బీకేల సిబ్బందితో మండల వ్యవసాయ అభివృద్ధి అధికారి విజయకుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ నెట్టి కంటయ్య,ఏఈవోలు శైలజలు 2024 ఖరీఫ్ సీజన్‌కి సంబందించి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశం లో చర్చించిన అంశాలు మండలంలో జరుగుతున్న రాయితీ వేరుశెనగ పంపిణీ, మండలాన్ని ఈ మధ్యనే వచ్చిన 50 క్వింటాళ్ల ఎల్ఆర్‌జీ-52 విత్తన రిజిస్ట్రేషన్,పంపిణీ గురించి ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ఆర్.బి.కె పరిధిలో సాగవుతున్న వివిధ పంటల సాగు గురించి సమీక్షించారు. ఇంత వరకూ మండలంలోని 12 ఆర్బికేల రాయితీ వేరుశెనగ రైతులకు సంబంధించి మొత్తంగా 2,730 మంది రైతులు రాయితీ కాయలకోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 2340 మంది రైతులకు 2176 క్వింటాళ్ల రాయితీ 'కె' రకం వేరుశెనగ కాయలను పంపిణీ చేశామని తెలిపారు.

ఆశ్రమంలో చీరలు పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: స్థానిక కమలపాడు రోడ్డు-రాఘవేంద్ర కాలనీలోని అగాపే ఆశ్రమంలో ప్రేమ్ సాయి, జాహ్నవి కుమారుడు ప్రేమ్ మిథున్ 2వ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు గురువారం అగాపే ఆశ్రమంలోని వారి అందరికీ అన్నదానం చేశారు. అదేవిధంగా ఆశ్రమంలోని స్త్రీలకు చీరలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ప్రేమ్ మిథున్ అమ్మమ్మ లక్ష్మీనారాయణమ్మ(పోలీస్),నానమ్మ గోవిందమ్మ, తాతయ్య ఆదినారాయణ, మామయ్య అభిషేక్ బంధుమిత్రులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా చిన్నారిని నిండు నూరేళ్ళ చల్లగా ఉండాలని దీవించి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

విశ్వవిద్యాలయంలో వైసీపీ ప్రభుత్వం వేధింపులు-ఎండి నాగభూషణం

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: వైసీపీ ప్రభుత్వంలో విశ్వవిద్యాలయాల్లో పనిచేసే ఉద్యోగుల మానసిక వేధింపులతో విధులు నిర్వహించలేక తీవ్రఇబ్బందులకు గురి అయ్యారని ఎండి నాగభూషణం పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజా ఓటు తీర్పుతో తీర్పునిచ్చారన్నారు. స్వేచ్ఛ, సుపరిపాలన, ప్రజల ప్రగతికి బాటలువేసే కూటమి గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘ అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు ఏపీ అభివృద్ధి, సంపద సృష్టి, వివిధ రాష్ట్రాలకు ప్రగతికి బాటలు వేస్తారన్నారు. జిల్లాలో ఎస్కేయూ, జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో కొందరు ఆచార్యులు వైసీపీ నేతలుగా వ్యవహరిస్తూ.. విశ్వ విద్యాలయ ఆదాయాన్ని దోపిడి చేసిన వైనం నెలకొందన్నారు. ప్రక్షాళనదిశగా పయనిస్తేనే అనంతలో విద్యార్థుల ప్రగతికి నాంది అవుతుందన్నారు.

కూటమి ఘన విజయంతో ఎస్కేయూలో సంబరాలు

విశాలాంధ్ర -జెఎన్టియుఏ: ఏపీలో కూటమి టిడిపి ,జనసేన, బజాపా ఘన విజయంతో ఎస్కేయూలో ఉద్యోగులు గురువారం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఉద్యోగులు మాట్లాడుతూ.. ఉద్యోగులపై వేధింపులు, నిరంకుషత్వ వైఖరి కి ప్రజలు ఓటు తో తుది తీర్పును ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం ప్రగతికి నాంది అవుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ గెలుపొందిన తర్వాత మొదటిసారిగా గురువారం విజయవాడలో చంద్రబాబు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబుకు పయ్యావుల కేశవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పార్టీలో అత్యంత సీనియర్‌గా ఉంటూ పనిచేస్తున్న కేశవ్ కు త్వరలో జరిగే క్యాబినెట్లో మంత్రి పదవి కూడా వచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

కిరికెరలో క్షయవ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కిరీకెర గ్రామంలో గురువారం హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ ఆధ్వర్యంలో, క్షయ వ్యాధి నివారణ టీకాలు (బీసీజీ) వేశారు. వారు మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వారు షుగర్ వ్యాధి, టీబీ వ్యాధి, ధూమపానం ఉన్న వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులకు ఈ వ్యాక్సిన్ కచ్చితంగా వేయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మి, ఎం పి హెచ్ ఎ (మేల్) జగదీష్ బాబు, ఆశ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : సీజనల్ వ్యాధులు రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఉరవకొండ మలేరియా సబ్‌యూనిట్ అధికారి కోదండ రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో చిన్న ముస్టురు, రాకెట్ల, రాకెట్ల తాండా,షేక్షాన్నిపల్లి,షేక్షానపల్లి తాండ,రాచర్ల తండా గ్రామాలలో మలేరియాపై అవగాహన కల్పించారు.మలేరియా ఆడ అనాఫిలాస్ దోమ కాటు వల్ల వస్తుందని ఈ దోమలు నీటిలో గుడ్లు పెట్టి అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఇంటిలో కానీ ఇంటి పరిసరాలలో గాని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని తెలిపారు. మలేరియా జ్వరం వచ్చిన వారికి మొదట చెలి వేసి ,జ్వరం వచ్చి తరువాత చెమటలు పట్టి జ్వరం విడిచి పెడుతుందని ఇలాంటి లక్షణాలు ఉంటే మలేరియా భావించి వెంటనే వైద్యుల్ని సంప్రదించాలని తెలిపారు. దోమ పుట్టకుండా మరియు దోమ కుట్టకుండా జాగ్రత్తలు తెలుకోవలని ,దోమతెరలు అలౌట్ మస్కిటో కాయిల్ వాడాలని సాయంత్రం వేపాకు తో పొగవేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ నాగ రంగయ్య,హెల్త్ సూపర్వైసర్ శేఖర్,హేమలత,సీఓ.భగవాన్ దాస్,నాగరాజు,ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

గొడవలు..అల్లర్లకు దిగితే ఉపేక్షించకండి- జిల్లా ఎస్పీ గౌతమిసాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : గొడవలు,అల్లర్ల కు దిగితే ఎవర్నీ ఉపేక్షించకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశించారు. గత రెండు రోజులుగా ఉరవకొండలో గొడవలు జరుగుతుండటంతో గురువారం ఉరవకొండ పట్టణంలో జిల్లా ఎస్పీ పర్యటించి తాజా పరి స్థితులపై ఎస్పీ ఆరా తీశారు. పట్టణంలోని క్లాక్ టవర్, పాతపేట, గాంధీబజార్ తదితరప్రాం తాల్లో తిరిగారు. సమస్యాత్మక కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిరంతరం మొబైల్ పార్టీలచే పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ఇంకా అవసరమనుకుంటే పట్టణంలోనే కాకుండా గ్రామాల్లో కూడా పి కెట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా అల్లర్లు, విధ్వంసాలకు పాల్ప డితే చట్టపరంగా గట్టి చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం పోలీసు స్టేషన్‌ను విజిట్ చేసి పోలీసు అధికారులతో మాట్లాడారు.స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా పని చేయాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్ రెడ్డి, ఉరవకొండ సి.ఐ సురేష్ బాబు, ఎస్సై రాఘవేంద్రప్పలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలు సాధించుకోవాలి

విశాలాంధ్ర-రాయదుర్గం: రాష్ట్ర ప్రయోజనాలను సాధించుకోవలసిన సమయం ఆసన్నమైందని ఆప్ జిల్లా కన్వీనర్ బి.వెంకట రమణ బాబు గురువారం పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ రాష్ట్రంలో ఘనమైన విజయం సాధించిన ఎన్డీఏ కూటమి ఈ ఎన్నికలో రాష్ట్ర ప్రజలు తీర్పును ఇవ్వడం ఇదే సమయంలో ఏపీ ప్రయోజనాలు అయిన పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణం, వెనుకబడిన 7 జిల్లాలు ఉత్తరాంధ్ర, రాయల సీమలకు నిధులు, పరిశ్రమలు విభజన చట్టం హామీల అమలు కోసం కృషిచేస్తూ ప్రజలు మీపై పెట్టుకొన్న ఆశలను నెరవేర్చలని వెంకటరమణబాబు కోరారు. రాష్ట్ర ప్రయోజనాలను నెరవేర్చేటట్లు అయితేనే ఎన్డీఏలో కొనసాగుతామని షరత్తు విధించాలని 5 కోట్ల మంది ఆంధ్రుల తరుపున మనవి చేశారు. కాలవ శ్రీనివాసులు అభినందనలు శాశనసభ ఎన్నికల ఫలితాల్లో రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు ఒక చారిత్రాత్మక తీర్పుతో కూటమి అభ్యర్థి అయిన కాలవ శ్రీనివాసులు 41, 659 మెజార్టీతో గెలుపొందిన కల్వకు శుభాకాంక్షలు తెలిపారు.

కాలవకు మంత్రిపదవి ఇవ్వాలి

అనంతపురం జిల్లా 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అధిక ఓట్లు వచ్చిన రాయదుర్గం శాశనసభ్యులు కాలవ శ్రీనివాసులుకు మంత్రి మదవి ఇవ్వాలని బాబును విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం ప్రజలు పెట్టుకొన్న ఆశల మేరకు ప్రాంతాభివృద్ధి చెందాలంటే బి.టి.పి. జలాశయానికి జీడిపల్లి నుంచి మొదలు పెట్టిన ఎత్తిపోతుల పథకాన్ని తెప్పించడం, గార్మెంట్ ప్రశ్రమలను పటిష్ట పరచడం, వలసల నివారణ, నిరుద్యోగ నిర్మూలన, పట్టణములో మరియు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజు వ్యవస్థ మెరుగు పరచడం, ఉంతకల్ జలాశయ నిర్మాణం, సాగు,తాగునీరు వంటివి జరగాలని రాయదుర్గం నియోజకవర్గంతో పాటు జిల్లా అభివృద్ధి చెందుతుందని ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారన్నారు. కాలవ శ్రీనివాసులుకు మంత్రి పదవి ఇవ్వాలని బాబును కోరారు. అనంతపురం జిల్లాలో ఎన్నికల విధుల్లో కృషి చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రిటర్నింగ్ అధికారులకు బాబు అభినందనలు తెలియజేశారు.

సార్వత్రిక ఎన్నికల విజేతలను అభినందించేందుకు ఈ-పోస్ట్ ద్వారా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రాప్తాడు: 2024 సార్వత్రిక ఎన్నికల విజేతలను అభినందించేందుకు ఈ-పోస్ట్ ద్వారా శుభాకాంక్షలు తెలిపే ఒక వినూత్నమైన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ పోస్టల్ శాఖ శ్రీకారం చుట్టిందని అనంతపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రతి ప్రజా ప్రతినిధికి ఈ-పోస్ట్ సందేశాల ద్వారా వారి విజయానికి హృదయపూర్వక అభినందనలు, వారి రాబోయే పదవీకాలానికి శుభాకాంక్షలు తెలియజేయటానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. ప్రజలు, అభిమానులు కేవలం రూ.10 రుసుము చెల్లించి తమ దగ్గరలో ఉన్న ఏదైనా ఒక పోస్ట్ ఆఫీసులో ఈ-పోస్ట్ ద్వారా తమ ప్రియతమ నేతకు శుభాకాంక్షలు పంపవచ్చు. ఇలా పంపించిన సందేశాలు నేరుగా ఆ నాయకుని చేతికే చేరుతాయి. తద్వారా, అన్ని నియోజకవర్గాల నుండి విజయవంతమైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తేలిపే అవకాశం కల్పిస్తుంది. ఈ-పోస్ట్ ద్వారా ప్రజలు 1,55,000 కంటే ఎక్కువ పోస్ట్ ఆఫీస్‌ల నెట్‌వర్క్ ద్వారా ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిషన్, ఫిజికల్ డెలివరీ కలయికతో దేశంలోని ఏ చిరునామాకైనా తమ సందేశాలను పంపవచ్చు. ఈ-పోస్ట్ ఇంటర్నెట్ ద్వారా సందేశాలను సాఫ్ట్ కాపీగా పంపుతుంది. అదేవిధంగా గమ్యస్థానంలో అది హార్డ్ కాపీ రూపంలో చిరునామాదారునికి డెలివరీ అవుతుంది. .కేవలం రూ. 10 లకే, ఏ4 పరిమాణం గల పేజీని ఈ-పోస్ట్ ద్వారా పంపించవచ్చు. దీనిపై మరింత సమాచారం కోసం పోస్ట్ ఆఫీసును సంప్రదించాలన్నారు.

ఎన్నికల విజేతలకు ఈపోస్ట్‌తో అభినందనలు

అనంతపురం: 2024 సార్వత్రిక ఎన్నికలలో విజేతలుగా నిలిచిన ఎమ్మెల్యే, ఎంపీలు, ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపేందుకు తపాలా శాఖ ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ పోస్టు పది రూపాయలు రుసుముతో సందేశాల ను 2024 లో ఎన్నికైనప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపే అవకాశం కల్పించడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలు, అభిమాను, రాజకీయ నేతలు సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ పేర్కొన్నారు.

వైసీపీ ఘోరంగా ఓటమికి కారణం జగన్మోహన్‌రెడ్డి

వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్యాయం
కార్యకర్తలు నాయకులను పట్టించుకోకపోవడమే కారణం
మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గంపల రమణారెడ్డి

విశాలాంధ్ర-గోరంట్ల: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఘోరంగా ఓటమిపాలు కావడానికి ప్రధాన కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కార్యకర్తలను నాయకులను ఏనాడు పట్టించుకోవడంలేదని వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గంపల రమణారెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వార్డు మెంబర్లను ఎమ్మెల్యేలుగా చేశారని ఎమ్మెల్యేలను మంత్రులుగా చేశారని అయితే పార్టీని, జెండాను భుజాలపై మోసిన కార్యకర్తలను జైలు పాలు చేశారని అయినా ఏనాడు ఎందుకిలాజరుగుతోందని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేవలం పెనుకొండ నియోజకవర్గంలోనే 104 కేసులు పెట్టడంతో పాటు ఒకే కులస్తులపై 48 కేసులు పెట్టిన ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లిన పట్టించుకోలేదని కార్యకర్తలు ఏమి చేయాలని దుస్థితిలో స్తబ్దతగా మారిపోయారని తెలిపారు. అదేవిధంగా కమిషన్లకు సచివాలయ భవన నిర్మాణాలు చేపట్టారని అయినా బిల్లులు మంజూరు కాకపోవడంతో అప్పులుపాలు కావడం జరిగిందన్నారు.వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఏమి జరుగుతుందో తెలుసుకోలేని పరిస్థితితోనే నేడు ఓటమికి కారణమన్నారు.ఒక సమాధి కట్టాలన్నా ట్రాక్టర్ ఇసుక రూ.6 వేలు చెల్లించాల్సిన పరిస్థితి. కొంతమంది రైతులకే బిక్షం వేసినట్లు వేశారని రైతులకు వైసీపీ హయాంలో ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. ఆటోలో టైలర్లకు ఇచ్చిన మాదిరిగా కూడా రూ.10 వేలు ప్రకారం రైతులకు ఇచ్చి ఉంటే ఎంతో మేలు జరిగేదని ఒక ప్రభుత్వాన్ని ఆర్గనైజేషన్ మాదిరిగా నడిపారన్నారు భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులను గురించి చేసుకొని మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ఏకతాటిపై తీసుకురావాలని లేకపోతే పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు.

విజయవంతంగా ముగిసిన సాధారణ ఎన్నికల ప్రక్రియ

అన్ని వర్గాల సహకారం మరువలేనిది-కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-రాప్తాడు: జిల్లాలో సాధారణ ఎన్నికలు-2024 ప్రక్రియ ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా పూర్తి కావడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సజావుగా సహకరించిన ప్రజలు, ఎన్నికల అధికారులు, జిల్లా అధికారులు, మీడియా మిత్రులు, ఎన్నికల పరిశీలకులు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మార్చి నెలలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి కౌంటింగ్ ప్రక్రియ వరకు ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు, భాగస్వామ్యం మరువలేనిదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని, సమిష్టి కృషితో ఎన్నికలను పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ నిర్వహణ విజయవంతంగా జరిగేందుకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందజేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అదనపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులకు వారికి జిల్లా ఎన్నికల అధికారి ధన్య వాదాలు తెలియజేసారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. అన్ని శాఖల అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా జరిగిందన్నారు. అలాగే కౌంటింగ్ ముగిసిన తర్వాత జిల్లాలో శాంతి భద్రతలను కాపాడాలని కోరారు.

మలేరియా పై అవగాహన ర్యాలీ-రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిహెచ్‌వో

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిహెచ్‌వో.నాగ రంగయ్య ఆధ్వర్యంలో గురువారం చిన్న ముస్టురులో మలేరియాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా ఆడ అనాఫిలాస్ దోమకాటుతో వస్తుందని ఈదోమలు నీటిలో గుడ్లు పెట్టి అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఇంటిలో కానీ ఇంటి పరిసరాలలో గాని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని తెలిపారు. మలేరియా జ్వరం వచ్చిన వారికి మొదట చెలి వేసి, జ్వరం వచ్చి తరువాత చెమటలు పట్టి జ్వరం విడిచి పెడుతుందని ఇలాంటి లక్షణాలుంటే మలేరియా భావించి వెంటనే వైద్యుల్ని సంప్రదించాలని తెలిపారు. దోమ పుట్టకుండా మరియు దోమ కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ,దోమతెరలు అలౌట్ మస్కిటో కాయిల్ వాడాలని సాయంత్రం వేపాకుతో పొగ వేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైసర్ శేఖర్, వైద్య సిబ్బంది హేమలత, భగవాన్ దాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించండి-ఎంపీడీవో సుబ్బరాజు

విశాలాంధ్ర-ఉరవకొండ: సచివాలయ సిబ్బందితో మండలస్థాయి అధికారులు సమన్వయం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉరవకొండ ఇంచార్జ్ ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. గురువారం ఉరవకొండ మండలంలోని చిన్న ముస్టూరు, ఆమిద్యాల 1,2,రాకెట్ల గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసి,సిబ్బంది హాజరు రిజిస్టర్ ను ఆధారము చేసుకొని బయోమెట్రిక్ అటెండెన్స్, గ్రామ సచివాలయ విభాగానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లడుతూ సచివాలయ సిబ్బంది అందరూ కార్యాలయపు పని వేళల్లో సమయ పాలన తప్పక పాటించాలని, ఎవరైనా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై క్రమ శిక్షణా చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ప్రజలకు, రైతులకు విద్యార్థులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అడ్మినిస్ట్రేషన్ అధికారి జయరాములు, పంచాయతీ సెక్రటరీలు రమణ కుమార్, నాగభూషణ, సచి వాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రాయదుర్గం ఎమ్మెల్యేగా కాలవ శ్రీనివాసులు 41 వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలవడంతో గురువారం అనంతపురంలోని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నివాసంలో బొమ్మనహాల్ మండలం తెలుగుదేశంపార్టీ మండల నాయకురాలు కావలి శ్యామలాదేవి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. బొమ్మనహాల్ మండలం నుండి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు భారీమెజార్టీ రావడంతో మండల నాయకులను ఆయన అభినందించారు.

జేనాన్న కళ నెరవేరిన వేళ-ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

విశాలాంధ్ర-శింగనమల: నాలుగు దశాబ్దాల మా జేజి నాన్న కళ నెరవేరిన సందర్భంగా తెలుగు దేశం పార్టీ ఇంతటి ఘన విజయం అందులో నేను ఒక భాగం కావడం, 2024 సాధారణ ఎన్నికల్లో నాగెలుపు తరువాత మా కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం సిద్ధలాపురం గ్రామంలో మా జేజి నాన్న కీ.శే.బండారు నారాయణ స్వామి సమాధికి నివాళులర్పించి,ఆయన ఆశీర్వాదం తీసుకోన్నారు.నన్ను ఆదరించి నాకు ఈఘనవిజయాన్ని అందించిన శింగనమల నియోజకవర్గం ప్రజలందరికీ నాగెలుపు కోసం కష్టపడిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువతకి,శింగనమల నియోజకవర్గం ప్రజలకి,నా మిత్రులకి, శ్రేయోభిలాషులకి, ప్రతిఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పక్కదారి పట్టిన నిధులపై చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-రాప్తాడు: గత ప్రభుత్వ హయాంలో మండలంలోని వివిధ గ్రామాల్లో 6 నెలలనుండి ఉపాధి హామీ నిధులు, పంచాయతీ నిధులు,మండల గ్రాంట్స్, డీఎల్ హెచ్ నిధులను కొంతమంది అధికారులు, సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు కుమ్మక్కై ప్రభుత్వ నిధులను అక్రమంగా కాజేశారని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈమేరకు ఎంపీడీఓ గీతావాణికి గురువారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి డ్రా చేసిన బిల్స్ విషయం గురించి తప్పు చేసిన, అధికారులు, సర్పంచులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు. మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు, కొత్తపల్లి సత్తి, నారాయణస్వామి ఉన్నారు.

9న జీ తెలుగులో డ్రామా జూనియర్స్ సీజన్ 7

విశాలాంధ్ర-అనంతపురం: అత్యంత ప్రేక్షకాదరణ పొందిన జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ ప్రారంభం కానుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవంతంగా 6 సీజన్లు పూర్తి చేసుకున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ 7వ సీజన్ ఈ నెల 9న, సాయంత్రం 6 గంటలకు ! ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు సారమవుతుందన్నారు. భావోద్వేగం నిండిన కథతో ప్రేక్షకుల హృదయాలను తాకే కథతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మేఘసందేశం ఈ నెల 10 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7.30 గంటలకు ప్రసారం కానున్నదన్నారు. కొన్నేళ్లుగా అందరి హృదయాలను గెలుచుకున్న పాపులర్ కిడ్స్ రియాలిటీ షో ఏడో సీజన్ కోసం తెలుగు బుల్లితెరపైకి రీఎంట్రీ ఇస్తోందన్నారు.డ్రామా జూనియర్స్ సీజన్ 7కు కూడా సీనియర్ నటి జయప్రద జడ్జిగా కొనసాగనున్నారన్నారు. టాలీవుడ్ కమెడియన్, దర్శకుడు బలగం వేణు, అందాల నటి పూర్ణ కూడా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించనున్నారన్నారు. చిన్న పిల్లలను కళాకారులుగా ఎదగడానికి, ప్రేక్షకులను అలరించడానికి జీ తెలుగు అద్భుత అవకాశాన్ని అందిస్తోందన్నారు.ఇక ఈ సీజన్ కి ప్రముఖ నటుడు, నిర్మాత శ్రీరామ్ వెంకట్ వ్యాఖ్యాతగా, పడమటి సంధ్యారాగం సీరియల్ అధ్య, రామలక్ష్మి మెంటర్స్‌గా వ్యవహరిస్తున్నారు.

సంబరాలు చేసుకున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-యాడికి: మండలం కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో తాడిపత్రి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యేగా జెసి అస్మిత్‌రెడ్డి విజయం సాధించిన సందర్భంగామండల కేంద్రంలోని అంకా లమ్మ వీధిలో టిడిపి నాయకులు కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రధాన కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి ముసుగు తొలగించి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి నివాళులర్పించారు. యాడికి మండల ప్రజలు జేసీ అస్మిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో విజయం సాధించడం పట్ల నాయకులు కార్యకర్తలు బాణసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు.పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, గుండా నారాయణ స్వామి, పాల నారాయణస్వామి, తీరం పురం నీలకంఠ, దేవయ్య, గన్నే రమేష్, రహంతుల్లా, నీలకంఠ రెడ్డి, గోపి, పాండు, విశ్వం, సుభాన్, చంద్ర, కృష్ణమూర్తి, పూలతోట రవి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

బీటెక్ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-జెఎన్టియుఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో గత నెలలో నిర్వహించిన బిటెక్ మూడో సంవత్సరం రెండో సెమిస్టర్ ఆర్-20, మూక్స్‌ఫలితాలు, బీటెక్ నాలుగో సంవత్సరం మొదటి సెమిస్టర్ ఆర్-20 ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల విభాగాధిపతి ఆచార్య ఇ కేశవరెడ్డి, కంట్రోలర్ చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.ఫలితాలు జేఎన్టీయూ వెబ్సైట్లో తెలుసుకోవచ్చని వారు విద్యార్థులకు సూచించారు.

8న జిల్లా సీనియర్ పురుషుల హాకీ జట్ల ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా సీనియర్ పురుషుల హాకీ చెట్ల ఎంపిక పోటీలు ఈనెల 8వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు ధర్మవరం ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నిర్వహిస్తున్నట్లు హాకీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హాకీ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి బి.సూర్యప్రకాష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన సీనియర్ పురుషుల జట్టు హాకీ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 27 నుండి 30వ తేదీ వరకు ధర్మవరంలో జరుగు సీనియర్ హాకీ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. ఈ ఎంపిక పోటీల్లో పాల్గొననున్న సీనియర్ క్రీడాకారులు 1.01.1995 తర్వాత జన్మించి ఉండాలని, ఆధార్‌కార్డు, జనన ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని బి.సూర్యప్రకాష్ కోరారు.

జిల్లా జట్టుకి ధర్మవరం బాలికలు

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరంలో ఆర్డిటి క్రికెట్ కోచింగ్ సెంటర్లో ప్రాక్టీస్ చేస్తున్న బాలికలలో ఎస్.నాగజ్యోతి, పి.తేజు దీపిక అండర్-19 విభాగంలో అనంతపురం జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని క్రికెట్ కోచ్ రాజశేఖర్, పృథ్వీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూఈ టీమ్ ఈనెల 7వ నుండి 13 వ తేది వరకు వెంకటగిరిలో జరగనున్న అండర్-19 ఇంటర్ జిల్లా టోర్నమెంట్‌లో పాల్గొనడం జరుగుతుందన్నారు. అండర్-23 జిల్లా జట్టుకి ఎస్.అనూష ఎంపికైనట్టు తెలిపారు. ధర్మవరం నుంచి ముగ్గురు అమ్మాయిల జిల్లా జట్టుకు ఎంపికవ్వడం హర్షించదగ్గ విషమన్నారు. అందరికి క్రీడలు అందించాలన్న ఉద్దేశంతో ఆర్డీటీ క్రీడా కేంద్రం పని చేస్తోందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈఅవకాశాన్ని ఆసక్తి గల క్రీడాకారులందరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపికైన వారిని అభినందనలు తెలియజేశారు.

రోగులకు సేవ చేయడం దైవసేవతో సమానం

శ్రీసత్యసాయి భజన మండలి సభ్యులు

విశాలాంధ్ర-ధర్మవరం : రోగులకు వివిధ రూపాలలో సేవ చేయడం దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి భజన మండలి పాత భజన మందిరం నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మందికి పాలు, బ్రెడ్, బిస్కెట్లను వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసేవ కార్యక్రమానికి నీలూరి సాంబశివుడు మనవడు జస్విన్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని వారు చేపట్టారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు దాతల సహాయ సహకారంతోనే తాము నిర్వహించడం జరుగుతుందని, వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి భజన మండలి వారు నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడి నిస్వార్థంగా సమాజానికి సేవ చేసినప్పుడే మానవతా విలు వలు పెరుగుతాయని తెలిపారు. అనంతరం డా.మాధవితో పాటు ఆసుపత్రి సిబ్బంది, రోగుల తరపున కృతజ్ఞతలను తెలియజేశారు.

జనసేనాని విజయం యువతకు చైతన్యం-అరిగెల భాస్కర్



విశాలాంధ్ర-ధర్మవరం : ప్రముఖ సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన వారాహి వాహనం పై ఎన్నికల ప్రచారం చేసి అపూర్వ విజయం సాధించారని ఆయన గెలుపు యువత కు చైతన్యమని ధర్మవరం జనసేన యువ నాయకులు అరిగెల భాస్కర్ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పదే పదే ప్రభుత్వం దృష్టికి తేవడానికి ఎంతో కృషిచేసిన పవన్ కళ్యాణ్ పొత్తుతో టీడీపీ భారీ మెజారిటీ సాధించడానికి దోహద పడ్డారని, జనసేన మేలు కూటమి మరువలేనిదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కూటమి విజయం మన రాష్ట్ర చరిత్రలో ఒకరికార్డు అన్నారు.ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి రావడం తెలుగు ప్రజల అదృష్టమన్నారు. ధర్మవరం కూటమి అభ్యర్థి వై.సత్యకుమార్ బీజేపీ ఎమ్మెల్యేగా నూతనంగా ఎంపిక కావడం ధర్మవరం ప్రజలు కోరుకున్న కల నెరవేరిందన్నారు.యువతకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు ఒక స్ఫూర్తి దాయకమన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ గెలుపు పట్ల పలువురు జనసేన యువత హర్షం ప్రకటించారు.

నీట్‌లో గుర్రం రామ్‌చైతన్యకు 885 ర్యాంకు

విశాలాంధ్ర-ధర్మవరం: నీట్-2024 సంవత్సరంలో విడుద లైన పరీక్ష ఫలితాల్లో ధర్మవ రం పట్టణంలోని మారుతీ నగ ర్‌కు చెందిన పద్మశాలి ఆ కు టుంబానికి చెందిన లక్ష్మీనారాయణ రుక్మిణీ దంపతుల రెండో కుమారుడు గుర్రం రామ్ చైతన్య నీట్‌లో 696/720 మార్కులు సాధించడం జరిగిందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలిండియా కోటాలో 2,545 ర్యాంకు, ఓబీసీ కోటాలో 885 ర్యాంకుతో అర్హత సాధించారు. తమ కుమారుడు విజయవాడ శ్రీచైతన్య గోపాల క్యాంపసులో ఇంటర్‌లోనూ 978 మార్కులతో పాటు నీట్‌లోనూ ఒకే సారి ఉత్తీర్ణత సాధించడం తమకెంతో గర్వకారణమన్నారు. గుర్రం రామ్ చైతన్య మాట్లాడుతూ తాను న్యూరో సర్జన్‌గా చేయాలనుకుంటున్నానన్నారు.అనంతరం పద్మశాలియ సంఘం, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, హర్షం వ్యక్తం చేశారు.

హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ

విశాలాంధ్ర-ధర్మవరం : హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ అని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఓ వీరమహనీయుడు అని అంబా భవాని ఆలయ అధ్యక్షులు గైక్వాడ్ గంగాధర్, కార్యదర్శి ఎం.జె.హరి గాధవ్, సరోజై కృష్ణమూర్తి, కేహెచ్.రాజా డిజైనర్ నాగరాజ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో 350వ పట్టాభిషేకం సందర్భంగా పూల మాల వేసి ఘనంగా వేడుక జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శివాజీ మహిళల పట్ల ఎంతో మక్కువగా ఉంటూ గౌరవం ఇచ్చేవాడని దేశ స్వాతంత్రం కోసం విశేషకృషి చేసిన మహనీయుడు అని, 1674లో అధికారికంగా రాయగడ్ కోటలో తన రాజ్యం యొక్క చత్రపతిగా పట్టాభిషేకం అయ్యారని తెలిపారు. అలాగే భారత ప్రధాని నరేంద్రమోదీ శివాజి గొప్పదనాన్ని కూడా వివరించడం జరిగిందని తెలిపారు. చత్రపతి శివాజీ పట్టాభిషేకం ప్రతిఒక్కరిలో సరికొత్త చైతన్యత్వాన్ని, కొత్త శక్తిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 350 సంవత్సరాలు కిందట చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జరిగిన సందర్భంలో ఆ వేడుకలో స్వరాజ్యం యొక్క స్ఫూర్తి జాతీయవాదం యొక్క భావన కలిసిపోవడం జరిగిందని తెలిపారు. భారత దేశము యొక్క ఏకత్వాన్ని, అఖండత్వాన్ని పరిరక్షించడానికి ఎనలేని ప్రాముఖ్యతను కట్టబెట్టడం జరిగిందని తెలిపారు.

శివాజీ కాలములో దేశంలో నెలకొన్న ఆత్మవిశ్వాసము వారి స్థాయిలను బట్టీ ఊహించుకోవచ్చునని వందల సంవత్సరాల తరబడి ధ్యానములో మగ్గినందువలన పౌరులలో ఆత్మవిశ్వాసం అడుగంటి పోయిందని తెలిపారు. శివాజీ ఆక్రమణదారులకు ఎదు రెడ్డి పోరాటం ఒక్కటే కాకుండా స్వాపరిపాలన అనేది సంభవమే అనేటువంటి ఒక నమ్మకాన్ని ప్రజలలో ఉత్తేజ పరచడం జరిగిందన్నారు. అదేవిధంగా బానిస మనసత్వాన్ని శివాజీ మహారాజ్ సమాప్తం చేసి ప్రజలను దేశ నిర్మాణం కోసం ప్రేరేతులను చేసిన మహనీయుడని తెలిపారు. మహారాష్ట్రలో ఈ తరహా కార్యక్రమాలను ఏడాది పొడవునా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

రైతులకు విత్తనాలు పంపిణీ చేయండి

విశాలాంధ్ర-బత్తలపల్లి:రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు అధికారులను కోరారు. గురువారం స్థానిక సచివాలయంలో ఉన్న విత్తన వేరుశనగ కాయలు నాణ్యతను పరిశీలించారు. రైతు సంఘం నాయకుడు కమతం కాటమయ్య, సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సాగులో రైతులకు నాణ్యమైన విత్తన కాయలను మాత్రమే పంపిణీ చేయాలన్నారు. ప్రతి ఏటా రైతులకు ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదని అధికారులు వీటిపై దృష్టి సారించి అన్ని రకాల విత్తనాకాయలను పంపిణీ చేయాలని స్థానిక క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారిని హరిప్రియను కోరారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు కుళ్లాయప్ప, రామ కృష్ణ, నారాయణ, రాజా తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేగా ఎంఎస్‌రాజు గెలుపు పట్ల హర్షాతిరేకాలు

విశాలాంధ్ర-అగళి : మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎం ఎస్ రాజు 351 మెజార్టీతో గెలుపు పొందడం పట్ల మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు అభిమానుల సందడితో కిక్కిరించింది.బుధ గురువారల్లో నియోజకవర్గం నుండి వేలాదిమంది ప్రజలు ఎం.ఎస్.రాజుకు అయన గెలుపుకు కృషి చేసిన నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి కి ప్రజలు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రభుత్వ ఉద్యో గులు గజమాలలు, పుష్పగుచ్చాలు, శాలువాలతో ఎం.ఎస్.రాజును నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామిని అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. వేలాదిమంది ప్రజలు రావడంతో కార్యాలయం కిక్కిరిసిపోయింది. మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి అరాచక పాలనలో అభివృద్ధికి దూరమైన ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్, జెడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ కుమార్ స్వామి, మండల ప్రధాన కార్యదర్శి జయన్న, నాయకులు రాజన్న, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా, మాజీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్, చిన్ని, కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు మెలవాయి నారాయణప్ప, పట్టణ ఉపాధ్యక్షులు భానుదాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.ఎన్. హనుమంతు, చీపులేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వయోజనల బీసీజీ టీకాను ఉపయోగించుకోండి-కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి సోమ్లా నాయక్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలం పరిధిలోని భోజనాంపల్లి హెల్త్ క్లినిక్ ఆధ్వర్యంలో చిన్నకోట్లలో గురువారం నిర్వహించిన హెల్త్ క్యాంపులో భాగంగా వయోజనల బీసీజీటీకాను ఉపయోగించు కోండని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సోమల నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామస్థాయిలలో టీబి పేషెంట్లు పెరిగిపోతున్నం దువలన గ్రామ స్థాయిలో వారిని గుర్తించి తగు చేసి చికిత్స చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా టీబీ వచ్చిన పేషెంటు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి కుటుంబంలో 60 సంవత్సరాలు పైబడిన వారందరికీ బీసీజీ ఇంజక్షన్ ఇవ్వడం ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా గ్రామస్థాయిలో టీబీ నియంత్రణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ టీకాను తప్పనిసరిగా 60 ఏళ్లు పైబడిన వ్యక్తులు అలాగే ధూమపానం అలవాటున్న వ్యక్తులు అలాగే డయాబెటిక్ ఉన్నవారికి ఐదేళ్ల క్రితం టీబి వ్యాధికి లోనైన తగ్గిన వారికి, మూడేళ్ల టిబి రోగుల కుటుంబ సభ్యులకు తప్పని సరిగా టీకా ఇప్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం రమేష్ రెడ్డి ఎంపిహెచ్ఏ, ఏ ఎన్ యం, చిన్న రాణి, ఆశ వర్కర్ ఎస్ గంగాదేవి పాల్గొన్నారు.

కొత్త ప్రభుత్వం ప్రజా పరిపాలన చేయాలని సుదర్శన హోమం

విశాలాంధ్ర-కొత్తచెరువు:నూతనంగా ఏర్పాటు అవుతున్న ప్రభుత్వం రాష్ట్రములో ఏ అడ్డంకులు లేకుండా ప్రజా పరిపాలన చేయాలని ప్రముఖ పర్యావరణవేత్త రాజ యోగి డాక్టర్ భాస్కర్ నాయుడు గురు వారం సుదర్శన హోమం నిర్వహించారు. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సమీపంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి దగ్గరగల ఫామ్ హౌస్‌లో ఆయన సుదర్శన హోమం నిర్వహించారు. బిజెపి మాజీ మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ సుజాతమ్మ ఆధ్వర్యంలో అమావాస్య పంచగ్రహ కూటమి వల్ల ప్రజలకు ప్రభుత్వలకు ఇబ్బందులు కలవకుండా ప్రజలందరూ హాయిగా జీవించేలాగా సూపరిపాలన అందించాలని సుదర్శన హోమం నిర్వహించారు. దేశంలో ఏవిపత్తులు రాకుండా సుదర్శన మహా యాగం కాపాడుతుందని డాక్టర్ భాస్కర్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమానికి ఓడిసి అమడగూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దేవర శ్యాంబాబు, ప్రముఖ యోగా మాస్టర్ రాఘవేంద్ర, రవి నాయక్ శ్రీనివాస్ నాయక్ హరి, లింగమ నాయుడు , కృష్ణ మోహన్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీకి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-పెనుకొండ : బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు శివరామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం పెనుకొండ డిఎస్పి బాబ్ జాన్ సైదా ను బహుజన చైతన్య వేదిక బృందం అభినందనలు తెలిపారు సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిపినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలు పుతూ ఆయనకి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామాలలో బడుగు బలహీన వర్గాలకు ఎటువంటి ఇబ్బంది కలగ కుండా మంచి బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించి ప్రశాంత వాతావరణన్ని కల్పించినందుకు నియోజకవర్గంలో ఎటువంటి ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పోలీసులను అప్రమత్తం చేస్తూ శాంతిభద్రతలను భంగం కలగకుండా చేశారని ఆయనకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేష్లు,రవికుమార్, నాగరాజు ,రామాంజనేయులు, నరసింహులు, హనుమంతు ,తదితరులు పాల్గొన్నారు.

ఇలా అయితే ప్రయాణాలు సాగేదెలా...!

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటకు పోయే దారిలో గల అండర్ బ్రిడ్జిలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి బ్రిడ్జి కింద భుజం వరకు నీరు నిల్వ ఉండడంతో రాకపోకలు ఆగిపోయాయి. రైల్వే స్టేషన్ నుంచి ధర్మవరం టౌన్‌కు రావాలంటే బాటసారిలు, ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం వర్షం వచ్చినప్పుడల్లా ఆటంకం కలుగుతోందని ప్రజలు తెలుపుతున్నారు. రైల్వే అధికారులు గాని, ఆర్‌ఎంపీ అధికారులు గానీ పట్టించుకోకపోవడం వల్ల మా ఇబ్బందులు ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వాలు మారిన సమస్యలు పరిష్కారం కాక పోవడం దురదృష్టకరమని తెలుపుతున్నారు. ఇప్పటికైనా శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మొత్తం మీద రైల్వే అధికారుల దృష్టికి పోవడంతో శుక్రవారం పనులు చేపడతామని వారు హామీ ఇచ్చారు.

ఆ వార్డులో మాత్రమే వైసీపీకి ఆధిక్యత

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో పట్టణంలోని 36 వార్డులలో ఎన్డీఏ కూటమి బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్‌కు అత్యధిక మెజారిటీ లభించింది. కానీ కేవలం నాలుగో వార్డులలో మాత్రమే మాజీ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మెజారిటీ కైవసం చేసుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,45,758 ఓట్లులుండగా..2,18,282 మంది మాత్రమే తమ ఓట్లను సద్వినియోగం చేసుకున్నారు. ఎన్డీఏ కూటమికి -52,487 ఓట్లు రాగా వైసీపీకి-35,978 ఓట్లు, కాంగ్రెస్-2127 ఓట్లు రావడం జరిగిందన్నారు. మొత్తం మీద ఎన్డీఏ కూటమికి 16,509 ఓట్ల మెజారిటీ రావడం జరిగింది. ఈ ఓట్ల ఫలితాలు మెజార్టీ పట్ల పట్టణ ప్రజలతో పాటు తెలుగు దేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ చరిత్రలోలోనే ఇంత మెజార్టీ రావడం కీలక మరుపు రావడం జరిగిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

బాలుడి ఆచూకీ తెలపండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ ధ్యాన మందిరము దగ్గర నివసిస్తున్న గోపాల్ నాయక్, అరుణ బాయిల పెద్ద కుమారుడు బుధవారం ఉదయం ఇంట్లో నుండి వెళ్లిపోయాడని తెలిపారు. తెలిసినచోట, తెలియని చోట, బంధువులు,మిత్రుల వద్ద కూడా వెదకడం జరిగిందని, కానీ ఫలితం లేదని తెలిపారు.మా కుమారుడు పట్టణంలోని సంజయ్‌నగర్‌లో ఏడో తరగతి చదువుతున్నాడని, ఇంట్లో నుండి బయటికి పోయిన అబ్బాయి ఇంతవరకు రాలేదని వారు కన్నీటి పర్యంతమయ్యారు. చివరకు వన్టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అబ్బాయి ఆచూకీ వివరాలు తెలిసిన యెడల సెల్ నెంబర్ 94945 43702 కు తెలపాలని కోరారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

టీడీపీ కూటమి గెలుపు పట్ల యువత హర్షం

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కూటమి పెద్ద ఎత్తున గెలుపు రావడం పట్ల టీడీపీ ఇన్చార్జ్ షాహిద్ తెలుగు యువత నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 11వ వార్డులో వారు సంబరాలను జరుపుకున్నారు. అదేవిధంగా ఆలయంలో పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈకార్యక్రమం పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

మొక్కలు నాటుదాం.. పర్యావరణం కాపాడుకుందాం..!

విశాలాంధ్ర-ధర్మవరం: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని డాక్టర్ కుళ్లాయప్ప తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ధర్మవరం పట్టణంలో ఎటుచూచిన చెట్లు ఉండేవని, కానీ నేడు చెట్లను నరికి వేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. పర్యావరణంపై అవగాహన తక్కువగా ఉండటంతో భవిష్యత్ తరాలకు అంధకారం ఏర్పడే అవకాశం ఉందన్నారు. పాఠశాల స్థాయి నుంచే పర్యావరణంపై విద్యార్థులకు తోపాటు యువతకు కూడా పూర్తి అవగాహన కల్పించినప్పుడే పర్యావరణాన్ని కాపాడుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఇంటా ఒక మొక్కను నాటాలని, ఆ చెట్టే భవిష్యత్తులో మనకు నీడతో పాటు మంచి ఆరోగ్యాన్ని కూడా ఇస్తాయని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని వారు గుర్తు చేశారు. గ్లోబలైజేషన్ నేపథ్యంలో వాతావరణంలో సమతుల్యత దెబ్బతింటుందని అలా జరగకుండా ఉండాలి అంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యము అని వారు తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక సిద్ధార్థ లక్ష్మీనారాయణ గ్రూప్ థియేటర్ల యాజమాన్యం దివంగత అరిగెల పోతన్న,సాలమ్మ దంపతుల కుమారుడు అరిగెల లక్ష్మీ నారాయణ వర్ధంతి సందర్భంగా, వారి కుటుంబ సభ్యులు గురువారం కొత్తపేట లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలోనూ, గోట్లూరు అనాథాశ్రమంలోనూ వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వర్ధంతి సందర్భంగా ఇటువంటి అవకాశం మాకు రావడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. శుభకార్యాలు కుటుంబంలో ఏవైనా జరిగితే అనాథశ్రమంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

ఘనంగా మహా చండీయాగం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గుడ్డి బావి వీధిలోని త్రిలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా మహా చండీయాగం ఆలయ అర్చకులు రాఘవ శర్మ, ఆలయ కమిటీ, భక్తాదుల నడుమ నిర్వహించారు. ఆలయంలో హోమాలు కూడా నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. తొలుత త్రిలింగేశ్వర స్వామికి వివిధ పూజలతో పాటు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ కార్యదర్శి వేమయ్య

విశాలాంధ్ర-కదిరి: కదిరి నియోజక వర్గ టీడీపీ ఎమ్మెల్యేగా ఎన్నికైన కందికుంట వెంకట ప్రసాద్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తమపై ప్రజలు ఉంచిన నమ్మికాన్ని వమ్ము చేయకుండా ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు.మధునాయక్, గుడాలగుంది రమణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్, శేషం మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌లో సత్తా చాటిన విద్యార్థులు



విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గుట్టకింద పల్లిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 2023-24 విద్యాసంవత్సరానికి గానూ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు (ఎన్ ఎం ఎస్) 18 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో 131 మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రతిసంవత్సరం రూ.12 వేలు చొప్పున నాలుగేళ్లు పాటు ఉపకార వేతనం రావడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రథమ స్థానంలో సి.లక్ష్మీనివాస్, సి.పల్లవిలు విద్యలో అత్యుత్తమంగా రాణిస్తున్నారన్నారు. మోడల్ స్కూల్లో మొత్తం 18 మంది ఉపకార వేతనం పొందిన వారిలో పల్లవి, లక్ష్మీ దివాస్, కీర్తన, కార్తీక్, సంజయ్, మహాలక్ష్మి, కె.సంతోష్, టి.నిహారిక, ఎస్.నారాయణ, గణేష్, పవన శృతి, బి.మానస, ఉమేష్, జోషు, భవ్యసాయి, చాంద్‌బాష, జగన్, కీర్తి, యోషిక రావడం జరిగిందన్నారు.వారికి ప్రిన్సిపాల్ పద్మశ్రీతో పాటు ఉపాధ్యాయులు,సిబ్బంది అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రత్యేక పూజలు అందుకున్న మార్కండేయుడు

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక బ్రాహ్మణ వీధిలోని మార్కండేయ స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు.ఈసందర్భంగా కార్యసిద్ధివినాయకస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి, శ్రీభద్రావతి భావన ఋషులవారికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందంతో భజన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తాదులు, ఆలయ కమిటీ నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జగ్గా చిన్నసింగరయ్యతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, పద్మశాలియా కుల బాంధవులు పాల్గొన్నారు.

పిల్లలకు అర్థవంతంగా బోధించాలి



విశాలాంధ్ర-కొత్తచెరువు: ఒకటి.. రెండు తరగతుల విద్యార్థులకు అర్థవంతం గా బోధించాలని ఉపాధ్యాయులకు ఆర్జెడి రాఘవరెడ్డి సూచించారు. మండల కేంద్రమైన కొత్త చెరువులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం జిల్లాలోని విషయ నిపుణులకు రెండు రోజుల జ్ఞాన ప్రకాష్ రిఫ్రెష్మెంట్ కోర్సును ప్రారంభించారు. ఈకోర్సులో ఒకటి రెండు తరగతుల పిల్లలకు అర్థవంతంగా బోధించడానికి బోధన పరికరాలను ఎలా ఎలా ఉపయోగించాలి దానిపై శిక్షణ ఇచ్చారు. గణితం మరియు ఆంగ్లమును సులభతరం చేయడం ఎలా అనే అంశాలపై చర్చలు మరియు నూతన మూల్యాంకన విధానాన్ని పరిచయం చేశారు. వీటిపై శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని ఆర్జెడి రాఘవరెడ్డి సందర్శించి శిక్షణ తరగతుల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారిని మీనాక్షి, డైట్ ప్రిన్సిపాల్ రవి సాగర్, ఏ ఎంఓ మహేందర్‌రెడ్డి, ఎంఈఓ గోపాల్ నాయక్, ప్రథమ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, మరియు రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

మండల ప్రజలు ఇచ్చిన తీర్పు పరిపూర్ణమైంది

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల ప్రజలు పరిపూర్ణ మైన తీర్పు ఇచ్చారని వైసీపీ పాలన అంతం చేయడానికి కంకణం కట్టుకుని తెలుగుదేశం పార్టీపై ఉన్న నమ్మకంతో గౌరవించారని మండల కన్వీనర్ రంగారెడ్డి పేర్కొన్నారు. టీడీపీ తోనే అభివృద్ధి జరుగుతుందని నమ్మి వారి వారి ఓటుతో జగన్‌కు బుద్ధి చెప్పారన్నారు. మండలంలోని ఉద్యోగస్తులు, నిరుద్యోగులు, అంగనవాడి, ఆశావర్కర్లు ,వృద్ధులు వికలాంగులు, అన్ని వర్గాల ప్రజలు మూకుమ్మడిగా ఐదేళ్ల పాలనలో నరకం అనుభవించామని తెలుగుదేశం ప్రభుత్వ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వైసీపీ పాలనలో నాయకులు, కార్యకర్తలు పైన అనేక కేసులు పెట్టారన్నారు. దీంతో ప్రజలు ఆలోచించి అన్ని వర్గాల ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పారని రాక్షస పాలనకు అంతం పలికారన్నారు. ఏదిఏమైనా టీడీపీ విజయానికి కృషి చేసిన నాయకులు కార్యకర్తలు ప్రజలు అధికారులు, అనధికారులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి నివాళి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మున్సిపాలిటీలోని కొండాపురం గ్రామం బిసి కాలనీ కి చెందిన చాకలి నారాయణప్ప కిడ్నీల వ్యాధితో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు చాకలి నారాయణప్ప యొక్క భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీరాములు, ఈశ్వరయ్య,వేణు,నాగరాజు, ప్రసాద్, సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి సంతాపం

పెనుకొండ: మండల పరిధిలోని అడదాకులపల్లి గ్రామనికి చెందిన టీడీపీ కార్యకర్త బేల్దార్ బాబావలి హార్ట్ స్ట్రోక్ తో గురువారం చనిపోగా పెనుకొండ ఎమ్మెల్యే సవిత తరపున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాబావాలి తండ్రి కి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఈశ్వర ప్రసాద్, త్రివేంద్ర, బాలాజీ, బాబుల రెడ్డి, షమీ , దాదు, మంజునాథ్, బాలాజీ నాయక్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.